





తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకొని సిరా చుక్కను చూపుతున్న ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్, భద్రాద్రి ఎస్పీ వినీత్, పినపాక ఆర్‌వో ప్రతీక్‌జైన్ దంపతులు, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ప్రియాంక





తమ ప్రాంతాల్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశాక సిరా చుక్కను చూపుతున్న ఖమ్మం, పినపాక, సత్తుపల్లి నియోజకవర్గాల బీఆర్‌ఎస్ అభ్యర్థులు పువ్వాడ అజయ్‌కుమార్, రేగా కాంతారావు, సండ్ర వెంకటవీరయ్య







సిరా చుక్కను చూపుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు కందాళ ఉపేందర్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు, ఓటు వేస్తున్న ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ






# విజయతీరాలకు చేర్చేలా..

- ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- జనంతోపాటే క్యూలో నిలబడి ఓటు హక్కు వినియోగం
- అన్ని చోట్లా ఓటు వేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

తాము విజయతీరాలకు చేరేలా బీఆర్‌ఎస్ అభ్యర్థులు, తమ నాయకుడిని విజయ తీరాలకు చేర్చేలా ఆ పార్టీ ప్రజాప్రతినిధులు గురువారం ఓటింగ్‌లో భాగస్వాములయ్యారు. ఉమ్మడి జిల్లాలోని బీఆర్‌ఎస్ అభ్యర్థులైన పువ్వాడ అజయ్‌కుమార్, రేగా కాంతారవు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, బానోత్ మదన్‌లాల్, లింగాల కమల్‌రాజ్, హరిప్రియా నాయక్, వనమా వెంకటేశ్వరరావు, తెల్లం వెంకట్రావు, మెచ్చా నాగేశ్వరరావు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక, సీపీ విష్ణు వారియర్, ఎస్పీ వినీత్, నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు. వీరుగాక, ఇతర ప్రజాప్రతినిధులు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, తాతా మధు, కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. **–నెట్‌వర్క్**



ఖమ్మం నగరంలో ప్రజలకు అభివాదం చేస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్








ఖమ్మంలో నాయకులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్‌ఎస్ నేతలు




నగరంలో ఓటు వేశాక సిరా చుక్కలు చూపుతున్న సీపీఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు కుటుంబసభ్యులు, కొత్తగూడెంలో ఎడవల్లి కృష్ణ ఫ్యామిలీ